**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.07-07-2026న మంగళవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/12- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Ms.No.151, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (UBS) డిపార్ట్మెంట్, తేది. 15-06-2016, G.O.Ms.No.137, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (UBS) డిపార్ట్మెంట్, తేది.31-03-2017 నందు వీధి విక్రయిదారుల కమిటీని ఏర్పాటు చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారు. సదరు ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి తీర్మానం నెం. CR.No.Mc/2024-2025/434, తేది. 25-03-2025 నందు ఒక చైర్ పర్సన్ మరియు 18 మంది సభ్యులతో కలిపి మొత్తము 19 మందితో టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేసియున్నారు.

గౌరవ మున్సిపల్ కమీషనర్ మరియు చైర్ పర్సన్ వారి అధ్యక్షతన ది.08-05-2025 న సదరు కమిటీ వారి యొక్క తొలి సమావేశం నిర్వహించి వీధి విక్రయదారుల యొక్క సంక్షేమము కొరకు విజయవాడ పట్టణమును ఈ క్రింది తెలిపిన విధముగా మూడు వెండింగ్ జోన్లుగా విభజించి వీధివిక్రయదారులకు కేటాయించు విషయమై చర్చించి ఆ విధముగా తీర్మానము చేస్తూ వెండింగ్ జోన్ లు ఖరారు చేసిన తదుపరి వీధి విక్రయదారులకు తెలియపరుచుటకు, అంతేకాక సదరు వెండింగ్ జోన్లను క్రమబద్ధీకరించేందుకు తగిన చర్యలు తీసుకొనవలెనని చీఫ్ సిటీ ప్లానర్ వారిని ఆదేశిస్తూ సదరు అంశముపై తీర్మానించడమైనది.

1) గ్రీన్ జోన్ (There and no objection to Street Vendors)
2) అంబర్ జోన్ (Vendors are attached to operate on specified dates and at specified Timings)
3) రెడ్ జోన్ (Street Vendors are not allowed to operate)

ది.30-07-2025 న టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నందు విజయవాడ పట్టణములోని అన్ని వీధులను మ్యాప్ నందు మార్కింగ్ చేసి వీధి విక్రయమునకు అనుకూలమైన వీధులను గ్రీన్ జోన్ గాను, వీధి విక్రయమునకు అనుకూలము కాని వీధులను రెడ్ జోన్ గాను మరియు నిర్దిష్ట సమయాలలో మాత్రమే వ్యాపారము చేసుకొనుటకు అనుమతించబడే వీధులను అంబర్ జోన్ గాను మ్యాప్ నందు మార్కింగ్ చేయవలెననియూ, మ్యాప్ ల నందు గ్రీన్ జోన్ లను గ్రీన్ కలర్ తోనూ, రెడ్ జోన్ లను రెడ్ కలర్ తోనూ మరియు అంబర్ జోన్ లను ఎల్లో కలర్ తోనూ మ్యాపింగ్ మరియు మార్కింగ్ చేయవలెననియూ తీర్మానించడమైనది. ఈ విధముగా జోన్ లను వార్డుల వారీగాను, సర్కిల్ వారీగాను చేసి పట్టణ స్థాయి మ్యాప్ తయారుచేయవలెననియూ, ఈ ప్రక్రియ ది.04-08-2025 ( ఒక వారం) నాటికి పూర్తి చేయవలెననియూ తదుపరి వార్డు వారిగా అన్ని వీధులలో వీధి విక్రయదారులతో మ్యాపింగ్ చేయవలసినదిగా చీఫ్ సిటీ ప్లానర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, యు.సి.డి. మరియు పోలీసు డిపార్టుమెంటు వారిని ఆదేశించుచూ తీర్మానించడమైనది.

ది.24-10-2025 న జరిగిన టౌన్ వెండింగ్ కమిటీ సమావేశములో వెండింగ్ జోన్ లపై సూచనలు/ అభ్యంతరాలు స్వీకరించుట, విజయవాడ నగపాలక సంస్థ పరిధిలో వీధి విక్రయదారులు వ్యాపారము చేసుకొనుటకు వెండింగ్ జోన్ లను గుర్తించి అన్ని వీధులకు జోనులుగా మార్కింగ్ చేయవలెనని తీర్మానం చేయగా, దీనిపై UCD సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది కలసి గ్రీన్ జోన్లను – 697, రెడ్ జోన్ లను 320 మరియు అంబర్ జోన్ లను 138 జోనులను గుర్తించి మొత్తం 1155 జోనులను మ్యాపులలో మార్కింగ్ చేయుట జరిగినది. ఈ విధంగా చేసిన ప్రక్రియ మొత్తం జోనల్ కమీషనర్ల ఆధ్వర్యంలో పునఃపరిశీలన చేసి తుది జాబితా తయారు చేయవలసినదిగా జోనల్ కమీషనర్లకు ఆదేశములు జారీ చేయుటకు తీర్మానం చేయడం జరిగినది.

జోనల్ కమీషనర్ల ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి విక్రయదారులు వ్యాపారం చేసుకొనుటకు వెండింగ్ జోనులను UCD సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులతో వెండింగ్ చేయు ప్రాంతాలను సందర్శించి 685 గ్రీన్ జోన్ లను, 286 రెడ్ జోన్ లను మరియు 338అంబర్ జోన్ లను మొత్తము 1309 జోనులతో తుది జాబితాను ది.05-12-2025 న టౌన్ వెండింగ్ కమిటీ సమావేశము నందు కమిటీ వారికి సమర్పించుట జరిగినది.

విజయవాడ నగరము రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉండడం వలన ఈ నగరము అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నందున అనేక రంగాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ జిల్లాల నుండి అనేకమంది ప్రజలు నగరానికి వచ్చు అవకాశము ఉన్నందున భవిష్యత్తు అవసరాలను, ఇబ్బందులను బట్టి ఎవరికీ అసౌకర్యం కలగని విధంగా ట్రాఫిక్ నిబంధనల మేరకు వెండింగ్ జోన్ లను గుర్తించాలని కమిటీ సూచించడం జరిగింది. జోనల్ కమీషనర్ల ఆధ్వర్యంలో గుర్తించబడిన 1309 వెండింగ్ జోన్లను పోలీసు డిపార్టుమెంటు వారు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్రాఫిక్ రూల్స్ కు అనుగుణంగా తగు సవరణలు, సూచనలు చేయవలెనని ఈ ప్రక్రియ మొత్తం వారం రోజులలో పూర్తి చేయవలెనని కమిటీ తీర్మానం చేయడం జరిగింది. అందుకుగాను పోలీసు డిపార్టుమెంటు వారు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇరువురు కలిసి జాయింట్ గా క్షేత్రస్థాయిలో సందర్శన చేసి సర్కిల్ వారీగా తుది జాబితాను వెండింగ్ కమిటీకి సమర్పించవలెనను తీర్మానం చేయడం జరిగినది.

ఆ మేరకు CNo.300/DCP-TRF/VJA-CITY/2026, తేది. 04-05-2026 న టౌన్ వెండింగ్ కమిటీ సమావేశము నందు ట్రాఫిక్ పోలీసు వారు వారి సిఫారసు లతో కూడిన తుది నివేదిక కమిటీ వారికి సమర్పించుట జరిగినది.

ట్రాఫిక్ పోలీసు వారు ఇచ్చిన జాబితాలో సర్కిల్ - 1 పరిధిలో 57 అంబర్ జోనులు, 480 గ్రీన్ జోనులు, 148 రెడ్ జోనులను, సర్కిల్ - 2 పరిధిలో 49 అంబర్ జోన్ లను, 183 గ్రీన్ జోన్ లను, 54 రెడ్ జోన్ లను మరియు సర్కిల్ - 3 పరిధిలో 55 అంబర్ జోన్ లను, 80 గ్రీన్ జోన్ లను, 230 రెడ్ జోన్ లను సిఫారసు చేయడం జరిగినది. దీనిపై గౌరవ సభ్యులు చర్చించి ట్రాఫిక్ పోలీసు వారి సిఫారసులతో ఏకీభవించి వారు చేసిన సిఫారసుల మేరకు మొత్తం 161 అంబర్ జోన్ లను, 742 గ్రీన్ జోన్ లను, 432 రెడ్ జోన్ లను మొత్తం 1335 జోనులను కమిటీ ఆమోదించుట జరిగినది.

కావున, వీధి విక్రయదారుల చట్టం 2014 ననుసరించి విజయవాడ పట్టణములోని అర్హులైన వీధి విక్రయదారులకు వివిధ రకముల వ్యాపారములు చేసుకొనుటకు వీలుగా నిర్ణయించిన 1335 జోనుల యొక్క తుది జాబితాను ఆమోదము కొరకు ఉంచుతూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

**<u>జత:</u> టౌన్ వెండింగ్ జోన్ల జాబితా.**

(Rc.U4-106720/2014/SUSV)

7/7/26

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
" : కమీషనరు గారి టేబుల్ నకు,
" : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె. ప్రభుదాసు, బి.ఎ.,
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**<u>ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 07-07-2026</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.07-07-2026 ఉదయం గం.11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,
7/7/26
సెక్రటరీ i/c.,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

,, : కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది.07-07-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము</u>**

| | |
|---|---|
| 1 / 12 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

7/7/26
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.